క్లుప్తంగా

క్యాలెండర్ ఆవిష్కరణ



మహబూబాబాద్ అర్బన్: మానుకోట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం (జీటీఏ) క్యాలెండర్, డైరీని డీఈఓ పి.రామారావు శుక్రవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈఏడాది పది వార్షిక ఫలితాల్లో 10/10 గ్రేడ్‌లు సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జీటీఏ జిల్లా అధ్యక్షుడు కేదాసు వాసుదేవ్, సభ్యులు సరీరామ్, వెంకన్న, భరత్ వ్యాస్, ప్రతిభ, లత, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి భూమిపూజ



గార్ల: మండలంలోని రాంపురం పంచాయతీ కొత్తతండాలో గిరిజనుల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి ఎంపీపీ ఎం.శివాజీచౌహాన్ శుక్రవారం భూమిపూజ చేశారు. తొలుత సేవాలాల్ మహారాజ్‌కు భోగ్ భండారో కార్యక్రమం గిరిజనులు వారి ఆచార సంప్రదాయాల ప్రకారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్, రిటైర్డ్ అధికారి భూక్యా కస్నానాయక్, వైస్ ఎంపీపీ శ్రీనివాసరావు, ఎస్సై వెంకన్న, ఉపసర్పంచ్ భీముడు పాల్గొన్నారు.

సాయం చేయడం బాధ్యతగా భావించాలి



పెద్దవంగర: సహాయం చేయడం ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించాలని దాత జాటోతు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు సొంత ఖర్చులతో పరీక్ష ప్యాడ్లు, పెన్నులు హెచ్‌ఎం సురేష్ కుమార్ సమక్షంలో అందజేశారు. పదో తరగతిలో 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు రూ.3వేల ప్రోత్సాహక నగదు అందజేస్తానని దాత తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేంద్ర కుమార్, రమేష్, షహనాజ్ బేగం, రామచంద్రు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ




గూడూరు: మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర హైస్కూల్‌లో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎంగా సాత్విక్, డీఈఓగా సయ్యద్ నేహ, ఎంఈఓగా రాఘవాచారి, 16 మంది ఉపాధ్యాయులుగా వ్యవహరించారు.

మూడు రోజులు తాగునీటికి అంతరాయం

మరిపెడ రూరల్: పాలేరులోని ఫిల్టర్ బెడ్ మరమ్మతు పనులు చేపట్టనున్నారు. ఈనెల 13వ తేదీ నుంచి 15వ తేదీ వరకు మూడు రోజుల పాటు మిషన్ భగీరథ తాగునీరు సరఫరా అంతరాయం కలుగనున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మిషన్ భగీరథ అధికారులు శుక్రవారం వెల్లడించారు. ఇందుకు మహబూబాబాద్, వరంగల్ జిల్లాలలోని పాలేరు సెగ్మెంట్ పరిధిలో గల గ్రామాల్లో తాగునీటి సరఫరాకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయవల్సిందిగా ఆయా సర్పంచులు, కార్యదర్శులను మిషన్ భగరథ అధికారులు కోరారు.

కుంకుమార్చనలు



కేసముద్రం: మండలంలోని కోరుకొండపల్లి గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమంలో భాగంగా, శుక్రవారం మహిళలంతా భక్తిశ్రద్ధలతో సామూహిక కుంకుమార్చన పూజలను ఘనంగా నిర్వహించారు. వేదపండితులు సురేష్‌కుమార్‌శర్మ, పవన్‌కుమార్‌శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలను నిర్వహించారు.

'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి

మహబూబాబాద్ రూరల్: కంటి వెలుగు కార్యక్రమంలో సిఫార్సు చేయబడిన కంటి అద్దాల పంపిణీ కార్యక్రమం మండలంలోని మల్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం నిర్వహించారు. సర్పంచ్ ఆవుల కుమారీవెంకన్న, మెడికల్ ఆఫీసర్ విజయ్‌కుమార్, సూపర్‌వైజర్ పమ్మి నాగబ్రహ్మచారి, సిబ్బంది పాల్గొన్నారు. కంబాలపల్లిలో సర్పంచ్ సంద ఈరన్న, ఉప సర్పంచ్ వేణురెడ్డి, మెడికల్ ఆఫీసర్ సుధీర్‌నాయక్ కంటి అద్దాలు పంపిణీ చేశారు.

గార్ల: కంటివెలుగు కళ్లద్దాలను సర్పంచ్ అజ్మీర బన్సీలాల్ అందజేశారు. కార్యక్రమంలో ముల్కనూరు పీహెచ్‌సీ డాక్టర్ అవినాష్, హెచ్‌ఈఓ శ్రీహరి, హెచ్‌ఎస్‌లు ఇస్మాయిల్ బేగ్ పాల్గొన్నారు.

చిన్నగూడూరు: కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఉగ్గంపల్లి సర్పంచ్ బీసు పూలమ్మ, ఎంపీటీసీ ఉదయమ్మ అన్నారు. శుక్రవారం కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభించారు. పీహెచ్‌సీ వైద్యులు ప్రవీణ్, ప్రోగ్రాం ఆఫీసర్ కరుణాకర్, ఎంపీఓ యాకయ్య పాల్గొన్నారు.

మరిపెడ రూరల్: మండలంలోని భూక్యతండా గ్రామ పంచాయతీ కార్యాలయంలో మరిపెడ పీహెచ్‌సీ వైద్యుడు గుగులోతు రవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిబిరాన్ని సర్పంచ్ సేవ్యానాయక్ శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ భూక్యజ్యోతిరాం మూర్తినాయక్, డాక్టర్ వాణి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



తొర్రూరులో స్థానికులకు కంటి అద్దాలు పంపిణీ చేస్తున్న చైర్మన్ రామచంద్రయ్య

కురవి: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో కంటివెలుగు కార్యక్రమంలో భాగంగా పరీక్ష చేయించుకున్న లబ్ధిదారులకు శుక్రవారం కంటి అద్దాలను ఎంపీపీ గుగులోత్ పద్మావతి అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సరస్వతీ, సర్పంచ్ నూతక్కి పద్మ, ఎంపీటీసీ చిన్నంభాస్కర్, వైద్యులు విరాజిత, వేణుమాధవ్, శరత్, తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు: కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని అన్నారం రోడ్డులో కొనసాగుతున్న కంటి వెలుగు శిబిరాన్ని మున్సిపల్ చైర్మన్ సందర్శించారు. డిప్యూటీ డీఎంహెచ్‌ఓ గుండాల మురళీధర్‌తో కలిసి చైర్మన్ కంటి అద్దాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి,



కేసముద్రం: కంటి అద్దాలు పంపిణీ చేస్తున్న తహసీల్దార్ అబీద్ అలీ

కౌన్సిలర్లు రాము, రోజా, డీపీఎంఓ వనాకర్‌రెడ్డి, వైద్యులు పాల్గొన్నారు.

మహబూబాబాద్: కంటివెలుగు కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి కోరారు. మున్సిపాలిటీ పరిధిలోని12, 18వవార్డులో కొనసాగుతున్న కంటి వెలుగు శిబిరంను శుక్రవారం చైర్మన్ సందర్శించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ వేణుమాధవ్, రమేష్, జనార్దన్, రాజు పాల్గొన్నారు.

కేసముద్రం: ఇనుగుర్తి మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో శుక్రవారం రెండో విడత కంటివెలుగు కార్యక్రమాన్ని తహసీల్దార్ అబీద్ అలీ ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ దార్ల రామ్మూర్తి, ఎంపీటీసీ పింగిలి రజిత, వైద్యులు సురేష్, దేవేందర్, కిషన్, ఏఎన్‌ఎంలు కవిత, అల్లిక, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ఎంపీ, ఎమ్మెల్యేపై ఆరోపణలు అర్థరహితం

మహబూబాబాద్/మరిపెడ రూరల్/చిన్నగూడూరు/డోర్నకల్/గూడూరు/దంతాలపల్లి/కురవి

నర్సింహులపేట: ఎంపీ మాలోత్ కవిత, డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్‌పై టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి చేసిన ఆరోపణలు అర్థరహితమని వాటిలో నిజం లేదని బీఆర్‌ఎస్ నాయకులు అన్నారు. శుక్రవారం వారు విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. జిల్లా కేంద్రం శివారు మెడికల్ కాలేజీ పక్కన ఎంపీ కవితకు భూములు ఉన్నట్లు నిరూపిస్తే దేనికైనా సిద్ధమేనా, ఉంటే ఆభూములు ప్రభుత్వానికి రాసి ఇస్తుందన్నారు. డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్‌పై మాట్లాడే అర్హత రేవంత్‌రెడ్డికి లేదన్నారు. రాజకీయాల్లో క్రమశిక్షణ, ఎంతో ఓర్పుగల మచ్చలేని నాయకుడు రెడ్యానాయక్ అని తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్‌ఎస్ నాయకులు పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, ముత్యం వెంకన్న, రవినాయక్, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎస్‌కె మహబూబ్ పాషా, గూడూరు మండల అధ్యక్షుడు వేం వెంకటక్రిష్టారెడ్డి, వైస్ ఎంపీపీ ఆరె వీరన్న, డోర్నకల్ బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నున్నా రమణ మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, వైస్ చైర్మన్ కేశబోయిన కోటిలింగం, పీఏసీఎస్ చైర్మన్ చేరెడ్డి బిక్షంరెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షులు కత్తెరసాల విద్యాసాగర్, చిన్నగూడూరు మండల నాయకుడు వల్లూరి చెన్నారెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు మంగపతి రావు, వైస్ ఎంపీపీ వీరన్న, మరిపెడ ఎంపీపీ గుగులోతు అరుణరాంబాబు, జెడ్పీటీసీ శారద, పీఏసీఎస్ చైర్మన్ చాపల యాదగిరిరెడ్డి, వైఎస్ ఎంపీపీ గాదె అశోక్‌రెడ్డి, దంతాపల్లి మండల అధ్యక్షుడు ధర్మారపు వేణు, బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు బజ్జూరి పిచ్చిరెడ్డి, కురవి మండల అధ్యక్షుడు తోట లాలయ్య, నర్సింహులపేట ఎంపీపీ టీకుల సుశీల సర్పంచ్‌లు మల్లయ్య, సూరనాయక్, తదితరులు పాల్గొన్నారు.



మరిపెడ రూరల్: మాట్లాడుతున్న ఎంపీపీ అరుణ, జెడ్పీటీసీ సభ్యురాలు శారద

దయన్నను విమర్శించే స్థాయి లేదు

తొర్రూరు: రాష్ట్రంలోని గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపి జాతీయ స్థాయి అవార్డులు దక్కించుకున్న మంత్రి దయాకర్‌రావును విమర్శించే స్థాయి రేవంత్‌రెడ్డికి లేదని ఎంపీపీ చిన్న అంజయ్య, జెడ్పీటీసీ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్యతో కలిసి మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

'బీఆర్‌ఎస్‌కు వణుకు పుట్టింది'

కేసముద్రం: టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి యాత్ర బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులకు వణుకు పుట్టించిందని పీసీసీ సభ్యులు గుగులోతు దస్రూనాయక్, మండల అధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో వారు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అరాచకపాలనపై రేవంత్ రెడ్డి నిలదీస్తే, ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ బీఆర్‌ఎస్ నేతలు, రోడ్లపై రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి హంగామా సృష్టించడం సరికాదన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీకి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. కార్యక్రమంలో ధన్నసరి పీఏసీఎస్ వైస్ చైర్మన్ అల్లం నాగేశ్వర్ రావు, దయాకర్, ఎండీ.అయూబ్‌ఖాన్, సారయ్య, బాలునాయక్, నాగరాజు, పాల్గొన్నారు.

అధికారంలోకి వస్తే రుణమాఫీ

గార్ల: రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు రూ.2లక్షల వరకు రుణమాఫీ చేస్తామని టీపీసీసీ జనరల్ సెక్రటరీ కోటూరి మానవతారాయ్ వెల్లడించారు. శుక్రవారం స్థానిక వర్తక సంఘం భవనంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నియంత పాలన సాగిస్తూ రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని ఆరోపించారు. పార్టీ మండల అధ్యక్షులు దనియాకుల రామారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏబ్లాక్ అధ్యక్షుడు ఎంఏ.జలీల్, ఎంపీటీసీ వెంకట్‌లాల్, రాముగౌడ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



కేసముద్రం: మాట్లాడుతున్న దస్రూనాయక్

రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు సరైనవే

గూడూరు: హాథ్ సే హాథ్ యాత్రలో భాగంగా మానుకోటలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్‌పై చేసిన వ్యాఖ్యలు సరైనవేనని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకుడు యాకూపాష అన్నారు. శంకర్‌నాయక్‌పై రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను నిరసిస్తూ బీఆర్‌ఎస్ నాయకులు చేస్తున్న సవాల్‌కు కాంగ్రెస్ నాయకులు చర్చకు సిద్ధమేనంటూ ప్రతిసవాల్ విసిరారు.

ఆదివాసీల అభివృద్ధికి పాటుపడాలి

గూడూరు: ఏళ్ల నాటి నుంచి దట్టమైన అడవిలో జీవనం గడుపుతున్న దొరవారితిమ్మాపురం గ్రామాభివృద్ధికి, ఆదివాసీల అభివృద్ధికి ప్రభుత్వం పాటుపడాలని బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ దార్ల శివరాజ్ డిమాండ్ చేశారు. మండలంలోని మట్టెవాడ శివారు దొరవారితిమ్మాపురం గ్రామాన్ని శుక్రవారం బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో సందర్శించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి దార ప్రసాదరావు, తోకల నాగరాజు, హేమంత్, సీత, కృష్ణ, ఎర్రమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

నెల్లికుదురు: గ్రామ పంచాయతీ సిబ్బంది పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ మండల ప్రధాన కార్యదర్శి ఇస్సంపెల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు మండల కేంద్రంలో పాదయాత్ర వాల్‌పోస్టర్లను శుక్రవారం విడుదల చేశారు. ఈనెల 12 నుంచి 28 వరకు సాగే పాద యాత్ర పాలకుర్తి, జనగామ జిల్లా నుంచి హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ఎల్లయ్య, నర్సయ్య, రవి, మల్లయ్య, యాకయ్య, పుల్లయ్య, ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.

నిరంకుశపాలన అంతానికి కదలిరండి



గూడూరు: మాట్లాడుతున్న మహిపాల్‌రెడ్డి

గూడూరు: తెలంగాణలో కేసీఆర్ నిరంకుశ, నియంత, కుటుంబ పాలన అంతానికి భరోసా కల్పిస్తున్న బీజేపీతో ప్రజలంతా కలిసి రావాలని పార్టీ రాష్ట్ర నాయకుడు బద్దం మహిపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని గుండెంగ గ్రామంలో శుక్రవారం పార్టీ ఆధ్వర్యంలో సర్పంచ్ రవిసింగ్‌రాథోడ్ అధ్యక్షతన 'ప్రజా గోస-బీజేపీ భరోసా కార్నర్' మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. ప్రతీ నియోజకవర్గ కేంద్రాల్లో మీటింగ్‌లకు ఎక్కడికక్కడ కార్యకర్తలు హాజరై పార్టీని తెలంగాణలో పట్టు సాధించేందుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మోతీలాల్‌నాయక్, జిల్లా అధ్యక్షుడు వద్దిరాజు రాంచందర్‌రావు, నాయకులు కొమురయ్య, వెంకటేశ్వర్లు, వెంకన్న, మురళి పాల్గొన్నారు.

గార్ల: రాష్ట్రంలో సీఎం కేసీఆర్ రాక్షసపాలనను అంతమొందించేందుకు రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ పార్టీ అధికారంలోకి తీసుకొచ్చేందుకు పార్టీ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలని హైదరాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జ్ వాసుదేవరావు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర బీజేపీ మైనారిటీ మోర్చా కార్యదర్శి విమల్‌కుమార్‌జైన్, మాజీ ఎమ్మెల్యే అబ్బయ్య, మండల అధ్యక్షులు జశ్వంత్‌ఠాకూర్, భద్రాద్రి కొత్తగూడెం అధికార ప్రతినిధి రామచంద్రనాయక్ పాల్గొన్నారు.

దంతాలపల్లి: మండలకేంద్రంలో ఆదిలాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యుడు రమేష్ రాథోడ్, జిల్లా అధ్యక్షుడు ఒద్దిరాజు రామచందర్‌రావు, డోర్నకల్ ఇన్‌చార్జ్ లక్ష్మణ్ నాయక్, తదితరులు పాల్గొని మాట్లాడారు. నాయకులు తక్కువ సంఖ్యలో రావడంతో సభ వెలవెలబోయింది.

పాదయాత్రను జయప్రదం చేయండి



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఉపేందర్, తదితరులు

నెల్లికుదురు: గ్రామ పంచాయతీ సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం సీఐటీయూ ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదీన పాలకుర్తిలో ప్రారంభం కానున్న పాదయాత్రను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో పాదయాత్ర పోస్టర్లను శుక్రవారం ఆవిష్కరించారు. ఈపాదయాత్ర సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కర్ ఆధ్వర్యంలో 12వ తేదీన పాలకుర్తిలో ప్రారంభమై 28వ తేదీన హైదరాబాద్‌లో ముగిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు సమ్మెట రాజమౌళి, కుమ్మరికుంట్ల నాగన్న, గ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రత్నం అశోక్, బొండ్ల అప్పిరెడ్డి, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

అనుచిత వ్యాఖ్యలు విచారకరం

నెల్లికుదురు/మహబూబాబాద్ అర్బన్: బాబాసాహెబ్ అంబేడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యలను చేసిన హమారా ప్రసాద్‌పై చర్య తీసుకోవాలని న్యాయవాది, మాదిగ హక్కుల దండోరా జిల్లా అధ్యక్షుడు దర్శనం రామకృష్ణ అన్నారు. సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం ఎదుట నిరసన కార్యక్రమాన్ని శుక్రవారం చేపట్టారు. కార్యక్రమంలో న్యాయవాదులు భూక్య మోహన్, ఎస్‌కె పాష, సర్పంచ్ బోడ లక్ష్మణ్, బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ శివరాజ్, లక్ష్మణ్, నరేష్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న నాయకులు

స్కూల్ పేరు మార్పిడికి తీర్మానం



మాట్లాడుతున్న స్పెషల్ అధికారి శ్రీనివాస్

కురవి: మండలంలోని మోద్గులగూడెం శివారు జుజ్జూర్ తండా గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాల పేరును తొలగించి జీపీకి ఉన్న పేరును పెట్టాలని మెజార్టీ ప్రజలు తీర్మానం చేశారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి భవాని అధ్యక్షతన గ్రామసభను శుక్రవారం నిర్వహించారు. జుజ్జూర్ తండాలోని ప్రాథమిక పాఠశాలకు తండాకు చెందిన గోపానాయక్ భూమిని ఉచితంగా అందించారు. స్కూల్ భవనం నిర్మించారు. ఈసమయంలో స్కూల్‌కు గోపానాయక్‌కు బదులు సోమ్లాతండాగా పేరు పడింది. దాంతో కొన్నేళ్లుగా తండాలో పేరు మార్పిడిపై గొడవలు జరుగుతున్నాయి. ఈనేపథ్యంలో తెలంగాణ ఎడ్యుకేషన్ సొసైటీ సూచనల మేరకు ఉన్నతాధికారుల ఆదేశానుసారంగా గ్రామ స్పెషల్ అధికారి శ్రీనివాస్ నేతృత్వంలో గ్రామసభ నిర్వహించారు. పేరు మార్పిడిపై ఓటింగ్ నిర్వహించారు. మెజార్టీ ప్రజలు సోమ్లాతండా పేరు మార్చి జుజ్జూర్‌తండాగా పేరు పెట్టాలని తీర్మానం చేశారు. కార్యక్రమంలో తండావాసులు డాక్టర్ వీరన్న, రామునాయక్, నర్సింహ, శ్రీరాం, పూల్‌సింగ్, తిరుపతి, విజయ్, వెంకటేశ్, సుమన్, తదితరులు పాల్గొన్నారు.

'వాటా' ఆధ్వర్యంలో స్నాక్స్ పంపిణీ

మహబూబాబాద్ రూరల్: మండలంలోని అమనగల్ జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల పదో విద్యార్థులకు ఉదయం, సాయంత్రం వాషింగ్టన్ తెలంగాణ అసోసియేషన్ (వాటా) ఆధ్వర్యంలో శుక్రవారం స్నాక్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. హెచ్‌ఎం వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. వాటా కార్యవర్గ సభ్యుడు కంచరకుంట్ల సాయిరెడ్డి రూ. 20వేలు ఆర్థికసాయం చేశాడన్నారు. కార్యక్రమంలో వాటా మాజీ అధ్యక్షుడు సాయిరెడ్డి, బోర్డు ప్రెసిడెంట్ చంద్రసేన శ్రీరామోజు, ఉపాధ్యక్షుడు రవీందర్‌రెడ్డి సాధు, వ్యవస్థాపక సభ్యులు వంశీరెడ్డి పాల్గొన్నారు.



విరాళం అందజేస్తున్న బాధ్యులు

సంక్షిప్త సమాచారం

8వ వార్డు ఎన్నికలు నిర్వహించాలని వినతి

మహబూబాబాద్: మానుకోట మున్సిపాలిటీ పరిధిలోని 8వవార్డు ఎన్నికలు నిర్వహించాలని ఎల్‌హెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో ఏఓ వెంకటరమణకు వినతిపత్రంను అందజేశారు. ఈసందర్భంగా ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ.. వార్డు కౌన్సిలర్ రవినాయక్ మృతి చెంది పదినెలలు కావస్తున్నా నేటికి ఎన్నికలు నిర్వహించకపోవడం దారుణమన్నారు.

బొడ్రాయిని దర్శించుకున్న దీపికారెడ్డి

మహబూబాబాద్ రూరల్: పట్టణంలో నూతనంగా పునఃప్రతిష్ఠాపన చేసిన గ్రామ దేవత బొడ్రాయి తల్లిని తెలంగాణ సంగీత నాటక అకాడమి చైర్‌పర్సన్, నూకల రామచంద్రారెడ్డి మనుమరాలు దీపికారెడ్డి శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు నూకల నరేష్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, సీతామహాలక్ష్మీ, సౌజన్య, తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

కురవి: మండలంలోని తులిస్యాతండా గ్రామ పరిధిలోని లచ్చిరాం తండా తెలంగాణ గిరిజన సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం జిల్లా నాయకుడు మాలోత్ కిషన్ నాయక్ శుక్రవారం తెలిపారు. అధ్యక్షుడిగా బాదావత్ రంగానాయక్, కార్యదర్శిగా బాదావత్ రాందాస్, సహాయ కార్యదర్శిగా బోడ లింగనాయక్, ఉపాధ్యక్షులుగా బాదావత్ రవినాయక్, రాజానాయక్, సురేష్ నాయక్‌లను ఎన్నుకున్నారు.

రేవంత్‌రెడ్డిని కలిసిన జవాన్ భార్య

గార్ల: అరుణాచల్‌ప్రదేశ్ రాష్ట్రంలో ఇండియన్ టిబెటిన్ బార్డర్ పోలీస్‌గా పనిచేస్తూ విధి నిర్వహణలో మృతిచెందిన జవాన్ భూక్యా రమేష్ కుటుంబ సభ్యులు శుక్రవారం టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని కలిశారు. జవాన్ భార్య రేణుక, పిల్లలను ఆయన ఓదార్చారు. రాష్ట్రంలోనే ఉద్యోగం ఇచ్చేలా చూడాలని రేవంత్‌రెడ్డిని కోరరు.

వీఓఏలను ఉద్యోగులుగా గుర్తించాలి

మహబూబాబాద్ రూరల్: ఇందిరా క్రాంతి పథకంలో పని చేస్తున్న వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని సంఘం బాధ్యులు కోరారు. హైదరాబాద్ మహానగరంలోని సుందరయ్య పార్క్ వద్ద శుక్రవారం నిర్వహించిన మహాధర్నాకు మానుకోట జిల్లా నుంచి వీఓఏలు తరలివెళ్లారు.

చెక్కుల పంపిణీ

పెద్దవంగర: మండలంలోని ఉప్పరగూడెం గ్రామానికి చెందిన దుంపల యాకలక్ష్మికి మంజూరైన కల్యాణ లక్ష్మి చెక్కును సర్పంచ్ దుంపల జమున సమ్మయ్య శుక్రవారం అందజేశారు.

ఆగ్రోస్ రైతు సేవ కేంద్రంలో తనిఖీ

మరిపెడ రూరల్: మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలోని మరిపెడ ఏడీఏ శోభన్‌బాబు శుక్రవారం తనిఖీలు నిర్వహించాడు. మండల వ్యవసాయ అధికారి వీరసింగ్ పాల్గొన్నారు.

ఓటు హక్కు ఉంటేనే 'కంటివెలుగా'?

మహబూబాబాద్ రూరల్: ఓటు హక్కు ఉంటేనే కంటి వెలుగు నిర్వహిస్తున్నారని, ఇది ఎంత వరకు సమంజసమని సీపీఐ మండల కార్యదర్శి తండ సందీప్ అన్నారు. మండలంలోని ముడుపుగల్ గ్రామంలో కంటివెలుగు శిబిరం శుక్రవారం ప్రారంభం కాగా సీపీఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు శ్రీనివాస్, సతీష్, శేఖర్, సాయి, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

రూ.10లక్షలు అందించాలి

కేసముద్రం: రాష్ట్ర ప్రభుత్వం ఇంటిబంధు పథకాన్ని తీసుకువచ్చి, ఇళ్లు కట్టుకునే ప్రతి పేదవాడికి రూ.10లక్షలను అందించాలని ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్‌ఐకి వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ఎల్లయ్య, బిచ్చానాయక్, సూరయ్య పాల్గొన్నారు.

ముదిరాజ్ మహాసభ కార్యవర్గం ఎన్నిక

కురవి: తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండల నూతన కార్యవర్గ ఎన్నికలు శుక్రవారం ఏకగ్రీవంగా జరిగాయి. మండల కార్య నిర్వాహక అధ్యక్షుడిగా కొణతం పెంటయ్య, అధ్యక్షుడిగా కట్ల కర్నాకర్, ప్రధాన కార్యదర్శిగా నీలం సుధాకర్, ఉపాధ్యక్షుడిగా ఆవుల రాంబాబు, బయ్య శ్రీనివాస్, కుంట యాదగిరి, కార్యదర్శులుగా ఈర్ల కృష్ణ, తోట వీరన్న, గువ్వ వీరభద్రం, ప్రచార కార్యదర్శిగా వెంకన్న, సత్యం, యాదగిరి, కోశాధికారిగా నాగరాజు, ఐదుగురిని కార్యవర్గ సభ్యులుగా సోషల్ మీడియా ఇన్‌చార్జ్‌లుగా ఇద్దరిని ఎన్నుకున్నారు.

15నుంచి క్రికెట్ టోర్నమెంట్

మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని 18వ వార్డులో జిల్లా క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో త్వరలో నిర్వహించే మానుకోట మున్సిపల్ టీ-10 కప్‌ను బీఆర్‌ఎస్ యువ నాయకులు పరకాల ఇంద్రనీల్ రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఇంద్రనీల్‌రెడ్డి మాట్లాడుతూ.. ఈనెల 15వ తేదీ నుంచి జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో మానుకోట మున్సిపల్‌లో ఉన్న 36 వార్డుల్లో ఉన్న క్రికెట్ క్రీడాకారులతో టోర్నమెంట్ నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో టోర్నమెంట్ ఆర్గనైజర్ సయ్యద్ జాకీర్‌హుస్సేన్, సభ్యులు యశ్వంత్, విజయ్, నవీన్, మధు తదితరులు పాల్గొన్నారు.

అదుపు తప్పి ట్రాక్టర్ బోల్తా

నర్సింహులపేట: దంతాలపల్లి మండలంలోని గున్నెపల్లి గ్రామం కృష్ణకు చెందిన ఖాళీ ట్రాక్టర్ పడమటిగూడెం మీదుగా నర్సింహులపేటకు వస్తుండగా చిత్తుకుంట సమీపంలో అదుపు తప్పి బోల్తా పడింది. డ్రైవర్ చాకచక్యంగా స్వల్ప గాయాలతో తప్పించుకున్నాడు.

గుర్తుతెలియని మృతదేహం గుర్తింపు

డోర్నకల్: డోర్నకల్ శివారు మున్నేరువాగు సమీపంలో శుక్రవారం గుర్తు తెలియని మృతదేహన్ని డోర్నకల్ పోలీసులు గుర్తించారు. డోర్నకల్ సీఐ వెంకటరత్నం తెలిపిన వివరాల ప్రకారం మున్నేరువాగు సమీపంలోని శివాలయం వెనుక మృతదేహం ఉందంటూ స్థానికులు అందించిన సమాచారం మేరకు ఘటనాస్థలానికి వెళ్లి పరిశీలించగా సుమారు 42 నుంచి 45 సంవత్సరాల వయసు కలిగిన వ్యక్తి మృతదేహం కుళ్లిన స్థితిలో కనిపించిందని తెలిపారు. మృతుడు ఎరుపు రంగు టీషర్టు, కుడి చేతికి దారం ధరించాడని, మృతదేహం ప్రక్కన నలుపురంగు లోమర్ ఉందన్నారు. మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు సీఐ తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

ప్రభుత్వ ఉపాధ్యాయుడి మృతి

గార్ల: గార్లలోని పుట్టకోట బజారు ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న అమరబోయిన శివరాం(50) శుక్రవారం ఖమ్మంలోని తన స్వగృహంలో గుండెపోటుకు గురై మృతిచెందాడు.

లక్ష్యాన్ని ఎంచుకొని చదవాలి

కేసముద్రం: ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని ఎంచుకుని చదవాలని కేసముద్రంస్టేషన్ సర్పంచ్ బట్టు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఇంటర్ ఫస్టియర్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు తాటికొండ రంగమ్మ-మల్లయ్య, స్వరాజ్యలక్ష్మీ-పుల్లయ్య ట్రస్టు ఆధ్వర్యంలో నగదు అందజేశారు. ప్రిన్సిపాల్ అజీజ్‌బేగ్, ప్రముఖ వ్యాపారవేత్త తాటికొండ పుల్లయ్య, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఉన్నత శిఖరాలకు ఎదగాలి

కొత్తగూడ: విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బానోతు వెంకన్న అన్నారు. శుక్రవారం కళాశాలలో ప్రథమ సంవత్సర విద్యార్థులు ద్వితీయ విద్యార్థులకు ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

మా భూములు లాక్కోవద్దు



నెల్లికుదురు: జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయ సమీపంలోని తమ భూములు లాక్కోని అన్యాయం చేయవద్దని శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ.. అనేక సంవత్సరాలుగా భూమినే నమ్ముకుని జీవిస్తున్నామని, కొత్త కలెక్టరేట్ నిర్మాణం, ఈవీఎం గోదాం నిర్మాణం, హరితహారం కోసం భూములను ప్రభుత్వం తీసుకుందని తెలిపారు. కార్యక్రమంలో బాధితులు రాంమ్మూర్తి, రవి, సిరి, సాల్యా, అర్జున్, అనిత, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

మద్దతు తెలిపిన బీఎస్పీ

సాలార్‌తండా గిరిజనుల భూములను ప్రభుత్వం బలవంతంగా లాక్కోవడం సరికాదని బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ దార్ల శివరాజ్ అన్నారు. ఎల్.విజయ్‌కాంత్, దార ప్రసాదరావు, జింక లక్ష్మణ్, నాగరాజు, తదితరులు మద్దతు తెలిపారు.